తుదివేలం అమ్మకం

గోషామహాల్ స్టేడియంవద్ద హనుమాన్ గుడికి సమీపమున నిజామాబాద్ రోడ్ పైగల 185 చ. గజముల వైశాల్యములో ఫాంటి మన్ ప్లాన్ గోడలోగల ప్లాట్ రిజిస్ట్రేషన్ సమయంలో స్వాధీనం చేయబడును. ఇప్పుడు ఈ ప్లాట్ హాజీమహమ్మద్ యాసీన్ కుమారుడు మహమ్మద్ అబ్దుల్ కరీంవద్ద రు. 4600/-లకు అమ్మకం షరతులో వున్నది. అట్టి దానిని 15-5-66 ఉ 10-0 గంటలకు తుది వేలం చేయబడును.

కమర్ అండ్ కంపెనీ

ఆక్షనీర్స్, హరిబౌలి, 28-2-540

గోలకొండ పత్రిక

Estd. 1924 102022 సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. Regd. No. H. 92

వివాహములకు

ప్యూర్ సిల్క్ & బనారస్ చీరెలు

ఆర్. ఆర్. గోపాల్

వత్తర్‌గట్టి, హైదరాబాద్

SABA

సంపుటి: 19 సంచిక: 123 హైదరాబాదు శనివారం 14-5-1966 పు 4 పేజీలు 7 పైసలు

భారత ఆర్థిక అవసరాలపట్ల విదేశీ అవగాహన పెరిగినదని ప్లానింగ్ మంత్రి శ్రీ అశోకమెహతా వివరణ

తమ వాషింగ్టన్, ఆటావా పయాణ ఫలితాలపై లోకసభలో ప్రకటన

న్యూఢిల్లీ, మే 18

స్వయంఆధారిత ఆర్థికవ్యవస్థా నిర్మాణంలో ఎక్కువ త్యాగముతో ఆత్మనిగ్రహంతో మనం పురోగమించడానికి వీలుగా ప్రపంచ బ్యాంకు యునైటెడ్ స్టేట్సు కెనడాలనుండి మనకు ఆర్థికసహాయం లభించగలదని ఇటీవలి తమ పర్యటనవల్ల అవగతమైందని కేంద్ర ప్లానింగ్ మంత్రి శ్రీ అశోకమెహతా నేడు లోకసభలో తెలిపారు.

తాము యునైటెడ్ స్టేట్సు అధికారులను భారతదేశానికి ఇతోధికముగా ప్రణాళికేతర పథకాలకు సహాయ మివ్వవలసినదిగా కోరామని యు.యస్. కాంగ్రెసు అమోదాన్ని పొంది తాము ప్రపంచ బ్యాంకు మదింపు మేరకు వర్తమాన సంవత్సరంలో సహాయ పడగల అవకాశమున్నదని తెలిపారన్నారు. తాము యు.యస్. లో జరిపిన సంప్రదింపులవల్ల భారత దేశానికి ఏమేరకు విదేశీసహాయం అవసరమో స్పష్టం చేశామన్నారు శ్రీ మెహతా ఏమేరకు విదేశీ సహాయము లభించగలదో తమ ప్రకటనలో వివరాల ఇవ్వలేదు వాల్గవ ప్రణాళికను రూపొందించివేతర్వాతదానివివరాలను ఈ సంవత్సరాంతంలోగా ప్రపంచ బ్యాంకు మరియు భారత సహాయక దేశాలతో చర్చించిన మీదట వివరంగా మనకు లభించే సహాయం ఎంతో తేలగలదన్నారు.

పూర్వంకన్నా భారత దేశానికి అధికముగా సహాయము ఇవ్వవలసిన అవసరత కలదని ప్రపంచబ్యాంకు యు.యస్ అధికార వర్గాలు గ్రహించాయన్నారుపీరు ప్రపంచబ్యాంకు అధ్యక్షులు భారత సహాయక దేశాలతో వర్తమాన సంవత్సరం అవసరాల చర్చిస్తామన్నారని త్వరలో ఆ దేశాలు ఏమేరకు సహాయపడగలవో తెలుసుకుంటామన్నారని చెప్పారు.

....

అగ్ని ప్రమాదాలలో ప్రాణ అస్తి నష్టాలు

హైదరాబాద్, మే 18

గూడూరుకు 11 మైళ్ళ దూరంలోగల మదకుమారులో ఈనెల 11న అగ్ని ప్రమాదము జరిగి రూ 1.5 లక్షల అస్తి ధ్వంసమైంది. ఒక స్త్రీ కాలిచనిపోయింది- విశాఖపట్టణం జిల్లాలోని పీర నారాయణం గ్రామములో 11వ తేదీ పగలు అగ్ని ప్రమాదము జరిగి 40 పూరిండ్లు కాలిపోయాయి- ఒక ముదుసలిస్త్రీ కాలి మరణించింది- అస్తి నష్టము లక్ష రూపాయలని అంచనా వేయబడింది-

తూర్పు గోదావరిజిల్లా రంగంపేటలో జరిగిన అగ్ని ప్రమాదములో ఒకరు కాలి చనిపోయారు- 67 గృహాలు పూర్తిగా ధ్వంసమైనవి- అస్తి నష్టము రూ- 8 లక్షలు-

తెనాలి తాలూకా నంగం జాగర్లమూడిలో అగ్ని ప్రమాదము జరిగి ఒక పురుషుడు ఒక స్త్రీ ఒక పిల్లవాడు చనిపోయారు- ఒక ఇల్లు 12 పశువులపాకలు 9 గడ్డివాములు కాలి పోయినవి- అస్తి నష్టము రూ- 32 వేలని అంచనా-

పబ్లిక్ వర్క్సు శాఖా మంత్రి పర్యటన

పబ్లిక్ వర్క్సు శాఖామంత్రి శ్రీ టి. రామచంద్రారెడ్డి మే 15 న విజయవాడకు జయలుదేరి వెళ్తారు. మరుసటి రోజు తెనాలి వెళుతారు. 17 న ఎడ్లపల్లికి నందర్శిస్తారు. 18 న తిరిగి హైదరాబాదు చేరుకుంటారు.

విజయవాడ అగ్ని ప్రమాదాలనష్టాలు

రెవిన్యూమంత్రి రామచంద్రారెడ్డి వివరణ

హైదరాబాద్, మే 18

కృష్ణాజిల్లాలోని వివిధప్రాంతాలలో జరిగిన అగ్ని ప్రమాదాలలో 21 మంది చనిపోయారని 2వేల ఇండ్లు కాలిపోయినవని అస్తినష్టము రూ-15లక్షలని 5వేల కుటుంబాలు నిరాశ్రయులైనవని విజయవాడనుండి తిరిగి వచ్చిన రెవిన్యూమంత్రి ఎన్- రామచంద్రారెడ్డి నేడు తెలిపారు- అగ్ని ప్రమాదాలు జరిగిన విజయవాడ ఇతర గ్రామాలకు వీరు బస్- జీప్- వీ- సంజీవయ్యర్ వెళ్ళి వచ్చారు-

ఈ అగ్ని ప్రమాదాలన్నీ ప్రమాదవశాత్తు జరిగినవేకాని వాటిని ఎవరూ సృష్టించివి కావని ఇవన్నీ ఒకేమారు జరగలేదని వీరిని అరాగా తీసుకొని అసాంఘిక శక్తులు చెలరేగకుండా గట్టి పోలీసు బందోబస్తు చేయబడినదని రెవిన్యూమంత్రి తెలిపారు.

కలెక్టరు ఇతర ప్రభుత్వ అధికారులు ప్రయివేటు సంస్థలు అగ్ని బాధితులకు తగు విధముగా తోడ్పడుతున్నాయి- ఆహారము, వస్త్రాలు ఇవ్వబడుతున్నాయి- అగ్ని ప్రమాదాలలో చనిపోయినవారి కుటుంబాలకు ప్రభుత్వము వందరూపాయల చొప్పున ఇచ్చింది- ఇతర బాధిత కుటుంబాలకు రూ. 50 చొప్పున ఇవ్వబడినవి- ప్రధాని సహాయనిధినుండి గూడా వీరికి సహాయము లభిస్తుంది. అగ్ని ప్రమాదపు వసాలు బాధితులకు కల్పించబడుతున్న సహాయము గూర్చి రేపు శాసనసభ్యులకు నివేదిస్తామన్నారు

ఉద్యోగావకాశాల హెచ్చింపునకు పారిశ్రామికీకరణ

అవశ్యకమని రాష్ట్ర ఆర్థిక మంత్రి ప్రకటన

శాతవాహన, మే 18

మన దేశములో పెరుగుతున్న జనాభాకు కొత్త ఉద్యోగావకాశాలు సృష్టించుటకు పెద్ద పెట్టున పారిశ్రామికీకరణే మార్గమని ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిశీలనలాఖామంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి గతసాయంత్రము ప్రకటించారు. ఇంజనీరింగ్ కళాశాల మైదానములో పారిశ్రామిక ప్రదర్శనకు ప్రారంభోత్సవము చేశారు. ముడి సరుకుల కొరత విద్యుచ్ఛక్తి సంక్షోభాలు ప్రస్తుతముగల తగ్గింపును చూచి పారిశ్రామిక వేత్తలు నిరాశ పడనవసరము లేదని ఈసవాల్ ను ఎదుర్కొనవలసివస్తుందని పారిశ్రామికముగా అభివృద్ధి చెందిన దేశాలు ఇట్టి ప్రదర్శనలు శాశ్వత ప్రాతిపదికపై ఏర్పాటు చేయబడుతాయన్నారు. రాష్ట్రములోని అన్ని జిల్లాలలో ఎగ్జిబిషన్ కమిటీలు ఏర్పరచడం తగునన్నారు-

శ్రీ వి. గోపాలరెడ్డి ఎన్నిక

న్యూఢిల్లీ, మే 18

కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ ఉపనాయకునిగా మరో సంవత్సర కాలానికి వి. గోపాలరెడ్డి ఎన్నికయినారు. కన్స్టాబుల్ లోకసభనుండి పోటీ చేసి మరో ముగ్గురు తమ ప్రత్యర్థులను ఓడించారు.

అగ్ని ప్రమాదంలో రు. 1 లక్షల అస్తినష్టం: ఒక వృద్ధవనిత మృతి

ఏలూరు, మే 18

ఏలూరు జిల్లాలోని తెనుగుపాడు గ్రామంలో ఇటీవల అగ్ని ప్రమాదం సంభవించి ఒకవృద్ధవనిత చనిపోయింది- అమెకుచెందిన రూ 1 లక్షలఆస్తి కూడా భస్మీపటలమై పోయింది.

మృగశిర ప్రవేశమున ఉచితంగా దగ్గు-దమ్ము ఔషధము

హైదరాబాదు, మే 18

ప్రతి సంవత్సరము మృగశిర కార్తి ప్రవేశమువాడు దగ్గుదమ్ములకు ఉచితముగా మందుపంచు మహాత్ము ఈ సంవత్సరము ది 7 6 1966 మంగళవారం ఉదయం 8 గంటలనుండి సాయంత్రం 4 గంటలవరకు దగ్గుదమ్ములకు ఔషధము ఈయబడును.

దూర ప్రదేశములందుండువారు ముందుగా పోస్టుద్వారా తెప్పించుకొని నిర్ణీత సమయమున మందు వాడవచ్చును. దాదాపు 50 సంవత్సరములనుండి వేలకొలది మంది మా ఔషధముచే ఆరోగ్యవంతులైనారు. అవసరమున్నవారు తుదిగుక చిరునామాకు వ్రాయవచ్చును

ఎమ్ పద్మనాభం, హిందీ పండిత్ ఇంటి నెంబర్ 1-7-808/3 ముషీరాబాద్, (లోయిఐస్కీ సమీపమున) హైదరాబాద్-20-ఎ.పి.

....

ప్రస్తుతం షేకబ్దుల్లాను విడుదల చేయడం సమంజసం కాదు

కాశ్మీరు ముఖ్యమంత్రి శ్రీ సాదిక్ అభిప్రాయం

శ్రీనగర్, మే 18

ప్రస్తుత పరిస్థితులలో షేకబ్దుల్లాను నిర్బంధం నుండి విడుదల చేయడము సమంజసంకాదనికాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ జి. యం. సాదిక్ తన అభిప్రాయము వెల్లడించారు.

పంజాబ్, మహారాష్ట్ర, గుజరాత్ మంది కాశ్మీర్ పర్యటనార్థం వచ్చిన విలేకరులతో శ్రీ సాదిక్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని అనుసరించి ఒక వ్యక్తి తన స్వేచ్ఛను బాధ్యతాయుతముగా సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు.

నాగదుండగులకు పాకిస్తాన్ చే ఆయుధాల సరఫరా

ప్రభుత్వమువద్ద ఆధారాలున్నాయని హోం మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, మే 18

నాగదుండగులకు వాడుతున్నఆయుధాలు పాకిస్తాన్ సరఫరా చేసినవని తగిన ఆధారాలున్నాయని నేడు రాజ్యసభలో హోంమంత్రి తెలిపారు.

తూర్పు పాకిస్తాన్‌లో నాలుగు ఆయుధాలోట్లు మిజో లకు గెరిల్లా పోరాటములో పాకిస్తాన్ శిక్షణఇస్తున్నదని గూడా వీరు మూలించారు నాగతిరుగుబాటుదారులు మిజోలు కలసి తిరుగుబాటు కార్యకలాపాలు సాగించే అవకాశమున్నదా? వీరు సంబంధాల పర్యవేక్షణకొనసాగుతుంది సమాచార మేమైనా అందినదా అని ఎ. బి. వాజ్‌పాయ్ అడుగగా ఆట్టి ప్రయత్నములోనే ఉన్నారని ఇంకా పరస్పరము సంబంధాల పర్యవేక్షణకోగలుగలేదని హోంమంత్రి తెలిపారు

....

రేకపర్తి ఇంటిలో తలదాచుకున్న పదిమంది మృతి

హైదరాబాద్, మే 18

ఈనెల 11వ తేదీన విజయవాడలోని కృష్ణలంక ప్రాంతంలో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు రేకపర్తులుగల ఇంటిలో పదిమంది తలదాచుకోగా వారంతా మంటల్లో ఇరుక్కొని చనిపోయారు విజయవాడనుండి నేడు ఇచ్చటికి వచ్చిన రెవిన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ఈసమాచారాన్ని తెలిపారు.

భారత దేశానికి 10 కోట్ల డాలర్ల అప్పు

ఈ సొమ్మును ముడిసరుకుల దిగుమతులకు వినియోగించే సూచన

కొత్తఢిల్లీ, మే 18

భారతదేశానికి అమెరికా పదికోట్ల డాలరు (47.6 కోట్ల రూపాయలు) అప్పుగా ఇవ్వ నిశ్చయించింది. నేడు ఈ ఒప్పందంపై సంతకాలుజరిగాయి.

భారతదేశము ఈసొమ్మును వ్యావసాయిక, పారిశ్రామిక ముడి సరుకుల దిగుమతికి అవసరమయ్యే విదేశీమారక ద్రవ్యముగా వాడుకొంటుంది.

ఈ ఒప్పందముపై భారత ప్రభుత్వ పక్షాన శ్రీ భూతలింగం, అమెరికా పక్షాన డా॥ జాన్ లాయిన్‌లు సంతకాలు చేశారు.

అమెరికా ఉపాధ్యక్షులు గత ఫిబ్రవరిలో భారత దేశము పర్యటనపుడు లాన్ పాత్రికెక్కు సహాయముగా యీ అప్పును ఇస్తామన్నారు.

ఈ అప్పులో భారత దేశము అమెరికావద్ద తీసుకొన్న అప్పు 8,160 కోట్లను వాటిది. ఈఅప్పుతీరమొదటి పదిసంవత్సరాలు ఒక్కశాతం వంతున తర్వాత 2.5 శాతము వంతున వడ్డీ చెల్లించవలసి ఉంటుంది-

చైనా పాకిస్తాన్ దురాక్రమణ ప్రమాదం

తగిన రక్షణచర్యలు తీసికొంటున్నట్లు రక్షణమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, మే 18

చైనాకు, పాకిస్తాన్‌కూ వ్యతిరేకముగా తగిన రక్షణచర్యలను తీసికొంటున్నామని రక్షణమంత్రి లోకసభలో నేడుచెప్పారు,

రెండుదేశాలు మన సరిహద్దు ప్రాంతంచేస్తున్న ప్రయత్నాలను మాము గమనిస్తున్నామన్నారు.

సరిహద్దు దృష్టితెల్పే తీర్మాన మీద సమాధానం చెబుతూ పాకిస్తాన్-చైనాదేశాలు కలిసి దాడిచేసే అవకాశాలు లేకపోలేవని శ్రీ త్యాగి అన్నారు.

ఉత్తరసరిహద్దులలోచైనాసైన్యాలు 1,15వేలమంది 150వేలవరకూ వుండవచ్చని అన్నారు వీరు ఉత్తరసరిహద్దు పొడవునా సైన్యాలు కేంద్రీకరించి ఉంచారని, అవసరమైతే తోటి సైన్యాలను తేగలరని చైనాకున్న దని రక్షణమంత్రి చెప్పారు.

....

ఉఖుల్ సబ్‌డివిజన్‌లో నాగవిద్రోహుల కార్యకలాపాలు

ఇంఫాల్, మే 18

దాదాపు వెయ్యిమంది నాగవిద్రోహులు ఫిరంగులు తేలికరకం మరకుపాకులు ఇతర ఆటోమేటిక్ ఆయుధాలతో మణిపూర్‌లోని ఉఖుల్ సబ్‌డివిజన్‌లో ప్రవేశించారని నేడుశాసనసభ్యుడొకరు ప్రకటించారు. వీరంతా ఒకేసారి ఉండకవివిధ ప్రాంతాలకు వ్యాపించిపోయారు.

ఉఖుల్ సబ్‌డివిజన్ నాగభూమి శాంతి ఒప్పందం పరిధిలోనిది. పర్వతాలలో మణిపూర్‌లోని కొండప్రాంతమందు ఈ దుండగులు తమ కార్యకలాపాలు ఉద్ధృతం చేయగలరని తెలుస్తున్నది, నాగ విద్రోహులు తమదేశీయ సైనిక శిక్షణాన్ని ఈ సబ్‌డివిజన్‌కు పదిమైళ్ల దూరంలో గల వనభతెలో పర్యవేక్షకులు వారు, ఇంకా నాంబాషి, కాంచాయ్, పుమింగ్, లాంగ్ వట్, లాటిక్, టువిలలో శిక్షణాలను పర్యవేక్షకులున్నారు. ఈ పరిసరాలలోని నాగ గ్రామాలనుండి ఈ దుండగులు తమ సైన్యంలోకి యువకులను చేర్చుకుంటున్నారు, బలవంతంగా ఆహార ధాన్యాలను వస్త్రాలను ధనాన్ని సేకరిస్తున్నారు, మణిపూర్ ప్రభుత్వము ఈ సమాచారాన్ని ఒక పత్రికా ప్రకటన ద్వారా తెలిపింది.

అమెరికన్ ఫైటర్ విమానాలచే చైనా విమానం కూల్చివేత

చైనా భూభాగంపై జరిగిన సంఘటన

పీకింగ్, మే 18

ఐదు అమెరికన్ ఫైటరు విమానాలు నిన్న సాయంత్రము చైనా భూభాగంలోకి చొచ్చుకొని వచ్చి క్షిపణుల సహాయంతో ఒక చైనీస్ విమానాన్ని కూలద్రోశాయని గతరాత్రి నవచైనావార్తా సంస్థ ప్రకటించింది.

శిక్షణమిత్రము ఎగురుతున్న ఈ విమానాన్ని అమెరికన్ విమానాలు కైలాలోని ఆగ్నేయదేశపు యన్నాన్ ప్రాంతంలో పడవేసినట్టు తెలుస్తున్నది

అతరాత అమెరికన్ విమానాలను కైనీస్ ఫైటర్ విమానాలుఎదుర్కొగా ఆవిమానాలు దక్షిణకైపు ఎగిరిపోయాయని వార్తా సంస్థ వివరించింది

చైనా హెచ్చరిక

అమెరికా చైనాతో యుద్ధంచేయ పూనుకొన్నట్లే చైనీస్ ప్రజలు అమెరికాను నిర్దాక్షిణ్యంగా తుదిచివెట్ట గలరని చేటితనయం చైనాప్రభుత్వం హెచ్చరించింది,

గత సాయంత్రం అమెరికన్ విమానాలు కైనీస్ విమానాన్ని కూలదోసిన తర్వాత చైనా పీకింగ్ రెడియోలో ఈహెచ్చరికను ప్రకటించింది.

అమెరికన్ విమానాలు ఉత్తర వియత్నాం, లావోస్, ఉత్తర సరిహద్దులు కలిసేచోటనుండి దూరిపోయాయని పీకింగ్ పత్రిక వెల్లడించింది

నేపాలు మిలు విస్తరణ పథకం

న్యూఢిల్లీ, మే 18

న్యూస్ ప్రింట్ ఉత్పత్తి కై నేపాలు మిల్లు విస్తరణ పథకం సిద్ధంచేయబడినదని బాల్గవ ప్రణాళికా కాలములో ఇదిఅమలుపరచబడుతుందని పరిశ్రమల మంత్రి డి పంజీవయ్య నేడు లోకసభలో తెలిపారు.

అగ్ని ప్రమాద బాధితులకు రూ. 5 వేల మంజూరీ

హైదరాబాద్, మే 18

విజయవాడ కురియు పరిసర గ్రామాలలో జరిగిన అగ్ని ప్రమాదాల బాధితులకు గాను రాష్ట్ర గవర్నరు రూ- 5 వేలు తమ నిధులనుండి మంజూరు చేశారు-

పశువుల మార్కెట్లపై నిషేధం

హైదరాబాద్, మే 18

తూర్పుగోదావరి జిల్లా విశాఖపట్నం ద్వారపూడి, తుని పూళ్ళలో పశువుల మార్కెట్లను గాని, సంతలను గాని, పశువుల ప్రదర్శనలను గాని, లేదా తదితరమైన పశువులసమీకరణకు సంబంధించిన వాటిని గాని నిర్వహించుట చేయడాన్ని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఒక నెలపాటు నిషేధించింది. ఈ నిషేధం ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ గవర్నరుగా ఉన్నంతవరకు అమల్లోకి వస్తుంది.

బంకట్లాల్ బిడుకా కాలధర్మం

హైదరాబాద్, మే 18

బంకట్లాల్ బిడుకా (82) నేటితెల్లవారుజామున కాలధర్మం చెందారు. గడచిన మూడున్నర సంవత్సరాల నుండి వీరు వ్యాధిగ్రస్తులై వున్నారు.

వీరు ప్రఖ్యాత వ్యాపారస్తులు, హైదరాబాద్ కెమికల్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్ మరియు ఇతరసంస్థలకు డైరెక్టర్‌గా ఉన్నారు. బిడుకా కామర్స్ కళాశాల స్థాపనకు వీరు ప్రధాన కారకులు మరోవాలుగుపాఠశాలలు ఒక హాస్టల్ ను స్థాపించారు

ఆర్థిక ఇబ్బందుల్లో జయంతి కుప్పనీ

రాజ్యసభలో శ్రీ దయాభాయి పటేల్ వివరణ: ప్రభుత్వం చేస్తే వీలున్నట్లు కేంద్రమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, మే 18

జయంతి షిప్పింగ్ కంపెనీ ఆర్థిక పరిస్థితి అతిక్లిష్టంగా ఉన్నట్లు పార్లమెంటులో సభ్యులు వెల్లడించారు. ప్రభుత్వం కంపెనీకి చేపట్టేంపథకాలు ఉన్నయని అభిజ్ఞవర్గాలు వారు భావిస్తున్నారు.

ఈ కంపెనీ వ్యవహారాలపై శ్రీ దయాభాయి పటేల్ సభవారిదృష్టికి తెచ్చి తీర్మానాన్ని నిన్న రాజ్యసభలో ప్రతిపాదించారు. ఈతీర్మానం ప్రతిపాదిస్తూ వీరు కంపెనీ వ్యవహారాలు సక్రమముగా నడవటం లేదనీ, అప్పిచ్చిన వారికి అతి తిరిగి సమ్మతంగన్న సమ్మతం లేదు పరిస్థితి యేర్పడి దనీ అన్నారు

కంపెనీ సొమ్ములో అధికభాగం విదేశీ బ్యాంకులలో ఉన్నందు వలన సొమ్ము ఎంత దుర్వినియోగ మైనదీ అంచనా వేయటం విచారణాసంఘానికి వీలుగాలేదోమోనన్న భయాని వీరు వ్యక్తంచేశారు

రేవులుకాన్ని చెల్లించలేక కంపెనీ వాహనమ కాలట్టు పెట్టినదనీ, కంపెనీ పలుచోట్ల అప్పులుతెచ్చినదనీ సభ్యులు చెప్పారు, ఆదాయపుపన్నును చెల్లించలేదన్నారు.

ఉద్యోగుల ప్రావిడెంటు ఫండు సొమ్ము కూడా చెల్లించలేకపోయారు

కంపెనీ ఆర్థిక పరిస్థితి సరిగా లేదు మాట యదార్థమేనని సమాధానమిస్తూ మంత్రి శ్రీ పూనాచాచా చెప్పారు ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా రెండు వౌకలను అమ్ముటకు కూడా ప్రభుత్వం అనుమతించినదని కూడా మంత్రి చెప్పారు.

ప్రభుత్వం కంపెనీకిచ్చిన అప్పుకు వడ్డీ చెల్లించడం లేదన్నారు. ఆర్థిక పరిస్థితి సరిగాలేదు. మరికొంత ఇవ్వమని కంపెనీ ప్రభుత్వాన్నిగోరినట్లు అదుకు ప్రభుత్వం నిరాకరించినట్లు కూడా మంత్రి చెప్పారు.

ప్రణాళికలమంత్రి ప్రకటనకు నిరసనగా కమ్యూనిస్టులవాకౌట్

విదేశీ ఏజెన్సీ పరిశీలించిన ప్రకటనను తాము వినమని ప్రొఫెసర్ ముఖర్జీ ప్రకటన

కొత్తఢిల్లీ, మే 18

ప్రణాళికల మంత్రి శ్రీ అశోక మెహతా తమ అమెరికాపర్యటనవలని ప్రకటనచేయనున్నసమయంలో నిరసన సూచకంగా లోకసభలో కమ్యూనిస్టు సభ్యులు వాకౌట్ చేశారు.

వాకౌట్‌కుముందు కమ్యూనిస్టు నేత బాయకులు ప్రొఫెసర్ హీరేన ముఖర్జీ విశ్వసంగిస్తూ, విదేశీపెట్టుబడి కొరకు భారతదేశము తన ఔదార్యాన్ని తెరచుకొన్నదని ప్రణాళికమంత్రిఅమెరికాలోచెప్పారని ఆరోపిస్తూ, అభివృద్ధి పథకాలాన్ని వాడినందుకు తమ తీవ్ర నిరసనను తెలిపారు

వాకౌట్ చేస్తూకమ్యూనిస్టుసభ్యులు కొందరు ప్రధానిపై వా. మంత్రివయి కొన్నివ్యాఖ్యలుచేశారు- ఈ వ్యాఖ్యలు రికార్డులలో ఉంచమని స్పీకర్ హనుమంతయ్య ప్రకటించారు- ఈ వ్యాఖ్యలను రికార్డునుండి తొలగించాలని కొందరు సభ్యులు సూచించారు-

తనను వారు నిందించారని శ్రీ అశోక మెహతా ఫిర్యాదుచేస్తూ సభ సభ్యులుగా తమకు రక్షణ కల్పించాలని స్పీకరుకు విజ్ఞప్తిచేశారు.

కొలువుల అనర్హ ప్రవర్తన, సభ మర్యాదలకు భంగం జరిగాయని శ్రీ ముఖర్జీఅన్నారు-

నిన్న శాసనచర్చలరూలింగ్ దృష్ట్యా ఈ వ్యాఖ్య చేయవలసిన అవసరములేదని స్పీకరు సభ్యులనుద్దేశించారు-

తమ ప్రకటనవిదేశీ ఆమోదంపొందిన తరువాత లోకసభలో చదువుతాను శ్రీ మెహతాయే నిన్నసభలో చెప్పారని విదేశీ ఏజెన్సీ పరిశీలించిన ప్రకటనను తాముచదవలచలేదని ప్రొఫెసర్ ముఖర్జీ అన్నారు.

సభాకార్యక్రమానికి ఆటంకాయం కలిగిస్తున్నారన్నకారణంవలని స్పీకరు శ్రీయస్-యం-బెనర్జీని సభనుండి వెళ్లమని స్పీకరుకోరారు-

శ్రీ మెహతానుకూడా వెళ్ళుమని చెప్పుమని స్పీకర్ కోర్డీ ఇచ్చారు- శ్రీ అశోక మెహతా దేశాన్ని అమెరికాకు అమ్ముతున్నారని, తాము సహించేదిలేదని సభ్యుడనీ శ్రీ మెహతా మానివేట్ చేయబడిన సభ్యుడనీ అన్నారు.

పెండ్లికన్న ముందు

పెండ్లి తరువాత నైన మీ కెట్టి కారణము వల్ల నైనా స్త్రీ పురుష సంబంధము నైన గుప్త రోగములు వచ్చిన యెడల 45 సం॥ల అనుభవమును, పరిశోధనమును పొందిన డా॥ కె. హౌస్ (GOVT REGD) గారిని సంప్రదించిన క్రొత్త యౌవనమును, పుష్టిని పొందగలరు. మీ కెట్టి సంకోచము అవసరము లేదు. ఔషధములతో పాటు విద్యుత్ యంత్రములతో గూడ చికిత్సఅరువబడును. చికిత్స విషయములు రహస్యముగా నుంచబడును.

సంప్రదించు వేళలు:
ఉ॥ 9-00 నుండి రాత్రి 9-00.

మేనేజర్
కుల్దీప్ మెడికల్ హాల్
(1947 స్థాపితము)
మొకరంజాహిల్రోడ్,
మోజంజాహిమార్కెట్ వద్ద,
హైదరాబాద్.

ఎక్కువపల్లి గ్రామ పాఠశాలకు శంకుస్థాపన

(మా విలేఖరి)

అమరగల్లు, మే 18

ఇటీవల వంచాయతీ సమితి బ్లాక్ అమరగల్లు కిందగల ఎక్కువపల్లి గ్రామము నకు శ్రీ కె. కె. రెడ్డి (కైరెన్స్ జిల్లా పరిషత్తు మహబూబ్ నగర్) వర్గుటనవందర్భములో ఎక్కువపల్లి గ్రామ ప్రజలు మేళవాయిద్యముతో స్వాగతము చెప్పారు. సభకు శ్రీ సుబ్రహ్మణ్యం నాయుడు ఎం. ఎల్. సి. గారు అధ్యక్షత వహించారు.

శ్రీ వీరారెడ్డిగారు గ్రామ ప్రజల పక్షమున సాంగతోపన్యాసములో ముదువెన్ను గ్రామ పంచాయతీ కిందగల ఇట్టి గ్రామంపేరు ఎక్కువపల్లి అయినప్పటికీన్ను అభివృద్ధి కార్యక్రమములో వెనుకబడి ఉన్నందుకు విచారము వెలిబుచ్చి రోడ్డు నిర్మాణము జరిపిన్న దానిని అనుమతి ఇవ్వగలరని కోరుచు సభికులకు స్వాగతము పలికిరి.

శ్రీ గోల్ వెంకట రెడ్డి గారు ప్రెసిడెంట్ పి ఎస్ బ్లాక్ కు ఉన్న వ్యాసములో నిజాం మాంగుపాఠశాల ప్రాముఖ్యమును గూర్చి తెలిపుచూ పరిపాయ పరిమితుల సగము దగ్గపై బ్లాక్ పక్షమున సరఫరా చేయగలమని చెప్పిరి.

శ్రీ కె. కె. రెడ్డి కైరెన్స్ ఎం. పి. మహబూబ్ నగర్ గారు పాఠశాల భవనమునకు శంకుస్థాపన గావించి గ్రామాభివృద్ధికి ప్రజలు ఐక్యమత్యముగ కలిసి మెలిసి అభివృద్ధి పనులు చేపట్టవలయునని పంచాయతీ సమితి జిల్లా పరిషత్తులు మీ వల్ల ప్రజలకు సహాయపడుటలో సమాత్రం వెనుకంజవేయవని, కొత్త బ్లాక్ వచ్చినవెంటనే మీ గ్రామ పాఠశాలకు భవనమునకు, రోడ్డు నిర్మాణమునకు ఆర్థిక సహాయము ఇప్పించగలనని హామీ నొసగిరి.

శ్రీ సుబ్రహ్మణ్యం నాయుడుగారు మాట్లాడుతూ గ్రామమునకు ఒక పాఠశాల, ఒక సహకార సంఘము, గ్రామ పంచాయతీ అత్యవసరమని పాఠశాల భవన నిర్మాణములో గ్రామ ప్రజలు శ్రీ వీరారెడ్డి గారికి సర్వవిధములుగా తోడ్పడి గ్రామాలకు కావలసిన మరి అభివృద్ధి కార్యమును చేపట్టవలయునని ఉద్బోధించిరి.

శ్రీ రాంకృష్ణారెడ్డి (ప్రెసిడెంటు పంచాయత్ సమితి బ్లాక్ మహబూబ్ నగర్) కృతజ్ఞతలు తెలియపరిచిరి.

....

శ్రీ అశోక మెహతాపై సభా హక్కుల తీర్మానం

సక్రమంగా లేదని స్పీకరు తోసివేత

న్యూఢిల్లీ, మే 18

పర్యాటకశాఖ మంత్రి పై లోకసభలో ప్రతిపాదించదలచిన హక్కుల తీర్మానానికి లోకసభ స్పీకర్ అనుమతి నివ్వలేదు.

పర్యాటకశాఖ మంత్రి శ్రీ అశోక మెహతా, పార్లమెంటులో చేయదలచిన ప్రకటనను ముందుగా ప్రపంచ బ్యాంకు, అమెరికా ప్రభుత్వాలకు పంపి, వారి అనుమతి పొందాలన్న విషయంపై శ్రీమతి రేణు చక్రవర్తి తదితరులు హక్కుల తీర్మానం తెచ్చారు.

పార్లమెంటులో చేయదలచిన ప్రకటనను విదేశీయుల అనుమతికి పంపటం సభాహక్కులకు భంగకరమని వీరు భావించారు

వీరి అభిప్రాయతో స్పీకరు ఏకీభవించలేదు.

రెండు పార్టీ బృందాలు సంప్రదింపులు జరిపి పుడు ఏకరుచేసే పద్ధతి మరొకటి అనుమతి యోగ్యంగా వుండటము అవసరమని ఇందులో సభాహక్కులకు భంగం కలిగించే అంశం యేదీలేదని స్పీకరు అన్నారు.

అంతర్జాతీయ సర్వజిత్ సం॥
వైశాఖ కృష్ణ నవమి
ఉ 8-:2 శతభిషం వ 1 28
రాత్ర 8_34 మొ: 19 21 వరకు
(శాలివాహనశకము : 24-2_1888
14-5-1966 శనివారము

గోలకొండపత్రిక

రిజిస్టరు నెం. 35280

14 మే 1966 శనివారం

అమెరికా సైనిక సహాయం

—(వ)—

సెనెట్ విదేశ వ్యవహారాల కమిటీ ముందు సాక్ష్యమిస్తూ అమెరికా రక్షణమంత్రి మాక్‌నమారా

రెండు చిత్రమైన విషయాలను చెప్పారు. ఒకటి భారత—పాకిస్తాన్ వైరుధ్యానికి కారణం కొన్ని శతాబ్దాలుగా కొనసాగుతున్న హిందూ — ముస్లిం వైషమ్యమట!; రెండవది తాము పాకిస్తానుకు చేసిన ఆయుధ సహాయము భారత - పాకిస్తాన్ సంఘర్షణకు దారితీయలేదట!

భారత - పాకిస్తాన్ వైరుధ్యాన్ని హిందూ — ముస్లిం వైరుధ్యంగా అమెరికా చిత్రిస్తున్న విషయాన్ని రెండు రోజుల క్రితమే ప్రస్తావించాం. ఆ విషయాన్ని అమెరికా రక్షణ మంత్రి నిర్వచనం బలపరచుతున్నది.

అమెరికా ఇదే నిర్వచనాన్ని భారత-పాకిస్తాన్ విభాదం పాత్రకమైన నాటినుండి ప్రచారం చేస్తూనే ఉన్నది; పలుయూరపు దేశాలు నిన్నటి సంఘర్షణకు కారణమిదేనని నమ్మకముగా నమ్మాయి కూడా.

మనది మత ప్రమేయంలేని సర్వజనస్వామిక రాజ్యాంగం. దాని దృష్టిలో అన్ని మతాలూ సమానమే; మతాన్నిబట్టి ఎటి తేడాలూ పాటించబడవు. కనుకే మన దేశంలో మత సామరస్యం పెంపొంది, హిందూ-ముస్లిం వైషమ్యాలు అంతరించాయి.

అమెరికా రక్షణ మంత్రి నిర్వచనమే సరియైనది అయి ఉన్నట్లయిన పాకిస్తాన్ దాడి ప్రారంభించగానే, కాశ్మీరులో తిరుగుబాటు సంభవించి ఉండవలసింది; దేశ వ్యాపితంగా ముస్లింలు ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలలో నయి నా పాల్గొని ఉండవలసింది. కాని తద్విరుద్ధంగా జరిగింది; హిందూ-ముస్లింలు ఒక్కుమ్మడిగా పాకిస్తాన్ దురాక్రమణను ఖండించారు; దేశ రక్షణకు కృషి చేశారు. ఆయూబ్ ఖాన్ వంటి భారత సైన్యంలోని ముస్లిం లెదరో పాకిస్తాన్ దురాక్రమణను అడ్డుకుటకు అప్పూర్వ త్యాగాలు చేశారు. కనుకే ఇదునాతన అమెరికా ఆయుధ సంపత్తితో పాకిస్తాన్ చేసిన దాడిని భారతదేశం నిగ్రహించగలిగింది; ఇది జగమెరిగిన సత్యం; యుద్ధక్షేత్రంలో శుద్ధి పొంది నిగ్గుదేంన మేలిమి.

అయినా దీనిని మనిబూసి మారేడుకాయ చేయచూచిన అమెరికా రక్షణ మంత్రి ప్రయత్నము సాహసమనక తప్పదు.

ఇట్టిదే వీరి రెండవ నిర్వచనం కూడా. అమెరికా సుమారు 50 కోట్ల డాలర్ల విలువచేసే ఆయుధాలను పాకిస్తాన్ కు ఇచ్చింది. ఈ ఆయుధాలే లేకపోయినట్లయిన, భారతదేశం మీద దాడిచేయగలిగే సాహసం పాకిస్తాన్ కు ఉండేదికాదు.

సుమారు మూడు వారాల క్రితం సెనెట్ విదేశాంగ వ్యవహారాల కమిటీ ముందు సాక్ష్యమిస్తూ భారతదేశంలో కొంతకాలం అమెరికా రాయబారిగా పనిచేసిన గాల్‌బ్రెత్ ఇదే విషయాన్ని చెప్పారు.

కమిటీ అధ్యక్షుని ప్రశ్నకు సమాధానమిస్తూ మాక్ నమారా అసలు సత్యాన్ని అపస్మారకంగానైనా వెల్లడించారు; ఆయుధ సహాయాన్ని ఆపటమేకాక, తాను రెండు దేశాలమీద వత్తిడిచేయటం వలనే యుద్ధం ఆగిపోయిందన్నారు అమెరికా భద్రతా సమితితో సెప్టెంబరు 30వతేదీన ఆమోదించిన తీర్మానము, తాష్కెంట్ ఒప్పందం ఈ వత్తిడి ఫలితమేనని స్పష్టమవుతున్నది.

ఈ విధంగా తాను తొలుత చెప్పింది సత్యం కాదంటూనే మరొక సత్యాన్ని (తనవత్తిడి వల్ల యుద్ధం ఆపివేయబడిందని) అమెరికా రక్షణ మంత్రి వెల్లడించారు.

ఈ సందర్భంలో మీరు సహాయాన్ని రాజకీయ ప్రయోజనానికి ఉపయోగించుకోన్నారా అని కమిటీ అధ్యక్షులు ప్రశ్నించగా యుద్ధం ఆపివేయాలన్నది తమ వాంఛ అనీ, అది రాజకీయ సత్యమని అంటారేమో తమకు తెలియదని లౌకికంగా మాక్ నమారా సమర్థించుకొన్నారు.

ఈ సందర్భంలో లౌక్యాన్ని ప్రదర్శించిన రక్షణ మంత్రి మరొక సందర్భంలో కుండబద్దలు కొట్టినట్లు మరొక సత్యాన్ని వెల్లడించారు.

విదేశాలకు సైనికసహాయం చేయటంచేత ఆయా దేశాల సైన్యాధికారులతోనూ నాయకులతోనూ సంబంధాలు ఏర్పరుచుకొనటకు సహాయపడింది. ఈవిధం ఆదేశ ప్రభుత్వాన్ని మార్చుటలో ఇది అధికంగా తోడ్పడింది."అని మాక్ నమారా చెప్పినట్లు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రిక వాషింగ్టన్ విలేఖరి వ్రాశాడు

ఒక దేశానికి సహాయము చేస్తూ, ఆ దేశనాయకులనూ, సైన్యాధికారులనూ లోబరచుకొని, ఆ దేశ ప్రభుత్వం తన చెప్పుచేతలను చాటించుడు ఇండొనీషియాలో ఏలా మార్చుటకు వారు కృషిచేస్తారని దీని వల్ల స్పష్టమవుతున్నది.

అమెరికా సైనిక సహాయాన్ని పొందగోరుతున్న భారతదేశం ఈ ప్రమాదాన్ని దృష్టిలో పెట్టుకుని వ్యవహరించటం అవసరం.

--

విజయవాడలో అగ్నిప్రమాదాలు

పరిస్థితిపట్టీలకు రెవిన్యూమంత్రి ఐ. జి. పి. ప్రయాణం

హైదరాబాద్, మే 18

విజయవాడలో జరిగిన అగ్నిప్రమాదాన్ని పరిశీలించి బాధితులకు తగు సహాయం ఏర్పాట్లను చేయుటకు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి విజయవాడకు రెవిన్యూమంత్రి రామచంద్రారెడ్డి

విజయవాడఅగ్నిప్రమాదాల్లో 2 వేల ఇళ్లుదగ్ధం:5 వేల మంది నిరాశ్రయులు

బాధితులకు రూ. 50 చొప్పున ప్రభుత్వ సహాయం : రెవెన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి వెల్లడి

విజయవాడ, మే 18

విజయవాడలో గత రెండు రోజులుగా సంభవించిన అగ్ని ప్రమాదాల్లో ఇళ్ళు కోల్పోయిన యజమానులకు ప్రభుత్వం రు 50 నగదు సహాయార్థం ఇవ్వగలదని రెవిన్యూ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి గవర్నరాతి ఇక్కడ ప్రకటించారు.

అగ్ని ప్రమాదంలో నష్టపోయిన ఇతరులకు కూడా పరిశీలన జరిపి పై మొత్తం నగదు మంజూరు చేయడానికి జిల్లాకలెక్టర్‌కు అధికారాలు ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు.

ఈ అగ్ని ప్రమాదాల్లో గుడిసెలతో సహా 2 వేల ఇళ్ళు దగ్ధమైపోగా 5 వేల మంది నిరాశ్రయులయినారని, ఆస్తి నష్టంపై అంచనా వేయబడుతున్నదని మంత్రి వివరించారు.

నిన్న ఇక్కడికి రెవెన్యూ మంత్రి, ఇన్స్‌పెక్టర్ జనరల్ శ్రీ ఎ. కె. వలియార్‌తోపాటు విజయవాడలో అగ్నిప్రమాదంలో చిక్కుకున్న ప్రాంతాల పరిశీలనకు వచ్చారు.

విజయవాడలో పెరిగిన జనాభా దృష్ట్యా పోలీసుల సంఖ్యను కూడా వృద్ధిచేయవలసి ప్రభుత్వం యోచిస్తున్నదని శ్రీ రామచంద్రారెడ్డి విలేఖరులతో చెప్పారు.

--

మహబూబ్‌నగర్ ఆర్.టి.సి. బస్సు డిపో అధ్వాన్న స్థితి

(మా విలేఖరి)

మహబూబ్‌నగర్, మే 18

మహబూబ్‌నగరం ఆర్. టి. సి బస్సు డిపోస్థితి దిగజారిన కడు అధ్వాన్నమగుచున్నది. సమయానుకూలముగా ఒక బస్సుకూడా బస్టాండ్‌కు రాదు ఇట్టి పరిస్థితిలోనట్టి గడబిడతరలి ప్రయాణీకులు బస్టాండులో వేచియుండవలసి వచ్చుచున్నది. ఒకప్పుడు రోజు పోవు బస్సులుకూడా డిపోఅధికారులు డ్రైవర్లు కూడా చేయుచున్నారు. ఇక్కడ ఉండవలసిన బస్సులు చాలా తక్కువ కడు అధ్వాన్నస్థితిలోఉన్నవి ఇట్టి పరిస్థితిని ఇట్టి బస్సులు ప్రయాణించుచున్న అక్కడక్కడ ఆగిపోవుటకు కారణమగుచున్నది డిపో అధికారులు బస్సులు సరిచేయుటకు శ్రద్ధ చూపుటలేదు. ఇట్టి పరిస్థితి ఇట్టి బస్సులు ప్రయాణించుచున్న ప్రయాణీకులకు అసౌకర్యమగుచున్నది. ఇట్టి పరిస్థితిని సరిచేయవలసిన అధికారులు ఉదాసీనత వహించుచున్నార

సి. పి. సి. 8 వ నిబంధన 1 వ ఆర్డర్ ప్రకారం ప్రకటన

సికిం|దాబాద్, సిటీసివిల్ కోర్టు ఛీఫ్ జడ్జి కోర్టులో

ఓ. ఎస్. నెం: 15 ఆఫ్ 1958

కె. వెంకటశాస్త్రి .... వాది

మరియు

1. పి. రుక్మిణమ్మ
2. పి. లక్ష్మీనారాయణ
3. పి. విద్యాసాగర్
4. పి. కుమారస్వామి
5. ఎల్. చిన్నకృష్ణారెడ్డి
6. కె. సత్యనారాయణరెడ్డి

} ప్రతివాదుల మధ్యన

ఇందుకు సంబంధించిన వారందరికి తెలియజేయునదేమనగా పైన పేర్కొన్న 1 నుండి 5 వరకు గల ప్రతివాదుల చేతులలో వున్న లేట్ పి వెంగల్ రావుగారి ఎస్టేట్ నిర్వహణ కొరకు లేట్ పి వెంగల్ రావుగారి కాకి వార్త్ అందరికరవున ప్రాతినిధ్యంఅరిపే అధికారమునకు 1915 ఐ. ఎ. నెం: 412 లో పైన పేర్కొన్న వాది శ్రీ కె వెంకటశాస్త్రిగారిని అనుమతించబడింది.

ఎవరికయిన ఏవిధమైన ఉద్దేశ్యంవుందేయెడల అట్టివారు వ్యక్తిగతంగా కాని లేక ప్లీడరు ద్వారా కాని సికిం|దాబాద్ సిటీసివిల్ కోర్టు ఛీఫ్ జడ్జికోర్టులో 17-6-66 ఉ: 11-0 గం॥ హాజరయి తగిన అర్హిచర్యలు తీసుకొనవచ్చును.

కోర్టు ఉత్తర్వు ప్రకారం

కె. ఆర్. కుప్పుస్వామిఅయ్యంగార్

సికిం|దాబాద్ - (అం.|వ.) 20-4-1966

కె. ఆర్. నరసింహన్
వాదితరపు అడ్వొకేట్స్

దివాన్ దేవిడి వద్ద 15-5-1966 ఆదివారం

ఉ॥ 10-0 గం॥ గొప్ప వేలం

కొలారం మిలిటరీ బారక్స్ నిర్వహించిన వస్తువుల పెద్ద మొత్తము బందరాది రకుగేటెడ్ జింక్ షీట్స్, టేక్‌వుడ్ దూలములు వానములు తలుపులు, కిటికీలు, మంగుళూరు కవేలీలు, పాలాదురాళ్ళు మరియు అనేక రకముల నిర్మాణపు సామాగ్రి, మిచనరీ భాగములు, స్క్రాప్ వస్తువులు ప్యాక్టరీపుల్లీస్, బాల్ బేరింగ్స్, సింగిల్ బరన్, కాస్టు ఐరన్ స్క్రాప్ బార్బెడ్ వైర్ మరియు అనేక వస్తువులు, కొయ్య, స్టీల్ ఫర్నిచర్, కాకరి, అలంకరణ వస్తువులు, డ్యూరీలు, పంకాలు, గృహోపయోగకర వస్తువులు గలవు. 14-5-1966 శనివారం తనిఖీ.

కె మూసా అండ్ సన్స్, ఆక్షనీర్స్
ఫోన్: 44111

శస్త్ర చికిత్స లేకుండా 24 గంటలలో విశ్రాంతి పొందగలరు

ఒక వేళ మీరు చిన్నతనములో చెడుగా తిరిగినను, లేక వయస్సు జాబిత కారణముగా, బలహీనతగాను మరియు అనేక విధములుగా సాధారణమైన మందులను తీసుకొనుట వలన రోగము వయసు వాళ్ళ విమరు చెందిన యెడల ఈ దివ్యమే ప్రఖ్యాతి గాంచిన

డా॥ రాయ్ (గవర్నమెంట్ రిజిష్టర్డు) సెక్స్ స్పెషలిస్టు

వారు విధము లైన గుప్తరోగములను వయముచేసిన వారిని కలిసి కొని పోగొట్టుకొన్న శక్తిని, ఆరోగ్యమును, యౌవనమును, మరల 24 గంటలలో పొంది తమ జీవితమును, సుఖవంతము చేసుకొనుడు.

పరముల యొక్క బలహీనతకు మందులవలనే కాక, విద్యుచ్ఛక్తి యంత్రముల వలన కూడ బాగుచేయబడును. దీని వలన అతిత్వరలో విశ్రాంతి పొందగలరు.

సంప్రదించు సమయము — ఉ॥ 8 గం॥ నుండి 1 గం॥, సా॥ 4 గం॥ నుండి 9-30 గం॥

రాయ్ మెడికల్ హాల్

1వ అంతస్తు సెంట్ మేరిస్ రోడ్, మనోహర్ టాకీసు సమీపమున

సికింద్రాబాద్.

నేడే చూడండి — నేడేచూడండి

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ సమర్పించు విజయలక్ష్మీపిక్చర్స్ వారి

నవరాత్రి

బసంత్ — హైదరాబాద్ | అలంకార్ — సికిం|దాబాద్

ప్రతిరోజు 3 ఆటలు 2-30, 6-00, 9-30

కళ్యాణ్ — వరంగల్ | విక్టర్ పాంథియన్ — విజయవాడ

-నవయుగ

ఇ.ఎం.ఇ. స్కూలుకు ముక్కరంజా ట్రోఫీ

హైదరాబాద్ మే, 18

ఇక్కడ పోలీసు మైదానములో జరిగిన (ఎన్స్ ముకర్జీ) ఇంటర్ సికింద్రాబాద్ టోర్నమెంటు కట్టకడపటి పోటీలో ఇఎంఇ పాఠశాల జట్టు ఏఒసి జట్టును ఓడించి ట్రోఫీ కైవసం చేసుకున్నది. స్కోరు: 3-0. ఇఎంఇ స్కూలు జట్టులో నారాయణ్, నరపాల్ సింగ్, కర్నెల్ సింగ్, కృష్ణన్, జాన్ దాస్, విలియమ్ మూర్, బిడ్డు, రత్నత్, చవాన్ ఇర్లా, ఎక్కా పాల్గొన్నారు.

రాష్ట్ర హాకీ ఛాంపియన్ షిప్స్

హైదరాబాద్, మే 18

నిజాం కాలేజి మైదానములో జరిగిన రాష్ట్ర హాకీ ఛాంపియన్ షిప్స్ పోటీ రెండుమ్యాచ్‌లో ఆంధ్రపదేశ్ పోలీసు జట్టు కర్ణాటక్ స్పోర్టు జట్టును ఒకేఒకగోల్ తో ఓడించింది. ఈ పార్టు కార్నర్ గోల్ ను సెంటర్ ఫార్వర్డు హుసేన్ సాధించాడు.

మరోమ్యాచ్‌లో రైల్వేరిక్రియేషన్ క్లబ్ జట్టు హెచ్ఎంటీస్ క్లబ్‌ను 8-1 స్కోరుతో ఓడించగా వేరొక మ్యాచ్‌లో ఏటిసి జట్టు సెంటర్ పోలీస్ లైన్స్ జట్టును 1-0 స్కోరుతో ఓడించింది.

డేవిస్ కిప్ తూర్పు మండలం 'బి' ఫయినల్స్

సింహళంపై ఇండియాకు విజయం

తిరువే|డం, మే 18

ఇక్కడ చెన్నై క్లబ్ కోర్టులలో జరిగిన డేవిస్‌కప్ తూర్పు మండలం "బి" ఫయినల్ పోటీలో ఇండియా జట్టు సింహళం జట్టును 5-0 ఆధిక్యంతో ఓడించింది 5-0 స్కోరుతో ఇండియా సింహళం ను ఓడించడం ఇది నాలుగవ పర్యాయం. లోగడ 1956 (కొలంబో), 1964 (హైదరాబాద్), 1965 (కొలంబో), వరుసగా సంవత్సరాలలో జరిగిన పోటీలలో ఇండియాకు ఈ ఘనత లభించింది.

ప్రేమ్‌జిత్ లాల్, శివ ప్రకాశ్ లాల్‌లు తొలిరోజున జరిగిన రెండు సింగిల్సుమ్యాచ్‌లలో వరుసగా పి ఎస్. కుమారాన్, బి-ఎల్- పీటోలను ఓడించారు స్కోర్లు: 6-2 6-4, 6-4 9-7, 6-2 6-2. మర్నాడు జరిగిన డబుల్సు పోటీలో లాల్, మిశ్రాలు కుమారాన్ పీటోలపై 6-8 6-2, 6-2 స్కోరుతో విజయం పొందారు.

ఆఖరి రోజున జరిగిన మరో రెండు సింగిల్స్ మ్యాచ్‌లలో శివప్రకాశ్, మిశ్రా కుమారాన్ 6-4, 6-8, 6-8 స్కోరుతో ఓడించగా రాణి, వెంకటేశన్, జి ఎక్స్ పెరీరాను 6-1, 4-6, 6-1 6-8 స్కోరుతో ఓడించారు.

విలూ సేథీకి గోల్ఫ్ విరుదం

లండన్‌లో మే 18

భారతదేశానికి చెందిన విలూ సేథీ సింహళం పొయ్యాహిరా గోల్ఫ్ విరుదాన్ని వరుసగా మూడవ పర్యాయం గెలుచుకొని హాట్ ట్రిక్ సాధించాడు. సింహళానికి చెందిన విస్ ఫెర్నాండోను ఆయన ఫయినల్స్ పోటీలో ఓడించారు.

అంతర్జాతీయ మ్యాచ్‌లో ఇండియా విజయం

న్యూజిలాండ్‌లో జరిగిన అంతర్జాతీయ గోల్ఫ్ పోటీలో ఇండియా గెలుపొందింది. ప్రముఖ భారతీయ ఆటగాడు, సింహళం గోల్ఫ్ ఛాంపియన్ అయిన విలూసేథీ భారత్ విజయానికి ప్రధానముగా తోడ్పడ్డాడు. ఉత్తమ రౌండు ఆటకు యిచ్చే విక్టోరియా కప్ కూడా సేథీ గెలుచుకున్నాడు.

ఆసియా యువజన ఫుట్‌బాల్

ఇండియాపై ఇజ్రాయిల్ విజయం

మనీలా, మే 18

ఇక్కడ జరిగిన ఎనిమిదవ ఆసియా యువజన ఫుట్‌బాల్ టోర్నమెంటు "బి" గ్రూప్ చాంపియన్ షిప్ రౌండు పోటీలో గత సంవత్సరపు విజేతలైన ఇజ్రాయిల్ బృందం భారత జట్టును 4-0 స్కోరుతో ఓడించారు. ఆట పూర్తార్థములో మూడు గోల్స్ జరిగాయి.

తైవాన్ విజయం

లోగడ జరిగిన గ్రూప్ 1 మ్యాచ్ ఒకదానిలో తైవాన్ జట్టు భారత జాతీయ జట్టును 2-1 స్కోరుతో ఓడించి ఛాంపియన్ షిప్ క్వార్టర్ ఫయినల్స్ దశకు చేరుకున్నది.

దక్షిణ మండలం వాలీబాల్ హైదరాబాదు జట్లు

హైదరాబాదు, మే 18

మద్రాసులో జరుగుతున్న దక్షిణ మండలం వాలీబాల్ ఛాంపియన్ షిప్స్‌పోటీలలో పాల్గొంటున్న హైదరాబాదు పురుషుల, మహిళలు, బాలుర జట్లకు దిగువ పేర్కొన్నవారు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

పురుషులు: అబ్దుల్లాహుసేని (కెప్టెన్), ఖలీద్, గోపాల్, రియాజ్ అహమద్ జరిపుద్దీన్, అన్వర్, గోవిందరెడ్డి, శ్రీనివాసరెడ్డి, హనీఫ్, ఏ. ఎ. దీన్, కరుణాకర్, శిక్షకుడు: ఎస్. ఎం ఖాద్రి. మేనేజరు: ఎల్. వెంకటరామారెడ్డి.

మహిళలు: సుధా గంగాభేడ్కర్ (కెప్టెన్), టి ముత్తిరెడ్డి, కర్ణియా రోజర్యో, ఇందిర, రత్నకిల్లాపని, సుల్తానా, ఇక్బాల్, పద్మ, గీత శిక్షకులు: ముత్తన, మేనేజరు, సులోచన.

బాలురు: పి దాస్ (కెప్టెన్) ఆజీజుల్లా, పి ధనంజయ, శామ్యూల్ ఆగస్టైన్ ఖమ్మంజిల్లా), శ్రీశైలం, నరసింహారెడ్డి (నల్గొండజిల్లా), శ్రీనివాసరెడ్డి, జి. సాంబయ్యరెడ్డి, మయపాల్ రెడ్డి (నిజామాబాదుజిల్లా) వాగ్భూషణ్, పి ఖాద్రి సలావుద్దీన్, ముజ్రత్, నిజాముద్దీన్ శిక్షకుడు: జి పి. బలరామ్, మేనేజరు: మహమ్మద్ ఇబ్రహీమ్.

రెఫ్రీలకు పిలుపు

హైదరాబాదు కేంద్ర వాలీబాల్ సంఘానికి చెందిన ఈక్రింద పేర్కొన్న అయిదుగురు అఖిల భారత రెఫ్రీలను దక్షిణ భారత పోటీల సందర్భముగా మద్రాసు సంఘం ఆహ్వానించింది:- మహమ్మద్ ఇబ్రహీం, రమేష్‌చంద్రి, ఎల్. వెంకటరామారెడ్డి, జి రాము చంద్రారెడ్డి, జి ఎఫ్ బలరామ్, దక్షిణ మండలం జాతీయ వాలీబాల్ టోర్నమెంటులో, అంధ్రప్రాతినిధ్యం వహిస్తున్న పురుషుల జట్టుకు జి గోపీచంద్ సారథ్యము వహిస్తున్నాడు. తక్కిన ఆటగాళ్ళు వీరు: మహమ్మదు అన్వర్ షరీఫ్, ఎం. సుబ్బారావు సి-హెచ్- కృష్ణమూర్తి, ఎ. గోవిందప్ప, కె. రాజారావు, పి శ్రీహరిరావు, ఎస్- కళ్యాణరావు, ఎ. జగన్ మోహనరావు, ఎ. రమణ రావు, పి. సత్యనారాయణ కె ఎస్ రామారావు, వై మోహనరావు డి వెంకటేశ్వరరావు, టి. గోపాలరావు, వి. కుమారశేఖర, కె. కృష్ణారెడ్డి- జట్టుకు నిమిగతా సభ్యులు శ్రీయుతులు డి. కుమార్, వి ఎల్. రావు గారలు వరుసగా మేనేజర్, జనరల్ జట్లకు మేనేజర్లుగా వ్యవహరిస్తున్నారు.

ఆంధ్రచదరంగం ఛాంపియన్ షిప్స్

అనంతపురం, మే 18

వీస్ మెమోరియల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇక్కడ జరిగిన ఆంధ్ర రాష్ట్ర చదరంగం ఛాంపియన్ షిప్ పోటీలలో ఈక్రింద పేర్కొన్న అయిదుగురు ఆటగాళ్లకూ, రన్నర్ పాయింట్లు వచ్చాయి. కాగా ప్రథమస్థానం నిర్ణయాత్మకమయి ఈ అయిదుగురిమధ్య పోటీ జరుగుతుంది. ఎస్. వేణుగోపాల్, జి. కుటుంబరావు, ఠాకర్ ద్వారకేష్, రెంటాల సుబ్రహ్మణ్యం, ఆర్.వి.ఎస్. మూర్తి, పి ఎస్. శామేశ్వరరావు.

ఖుఖారెస్టులో బ్రెజ్నేవ్

రొమేనియా ప్రభుత్వముతో రహస్య సమాలోచనలు జరుపుతున్నట్టు వార్త

మాస్కో, మే 18

బుఖారెస్టులో రొమేనియాదేశపు అధికారులతో సోవియట్ కమ్యూనిస్టు పార్టీ నాయకులు బ్రెజ్నేవ్ రహస్య సంప్రదింపులు సాగిస్తున్నట్లు తెలుస్తున్నది. బ్రెజ్నేవ్ రాక విషయంలో ఉభయ దేశాల ప్రభుత్వాలు ఎట్టి విషయాలను ప్రకటించక రహస్యముగా ఉంచాయి. బ్రెజ్నేవ్ అనుకోకుండా రొమేనియా వెళ్ళారన్నవార్త ఇతరదేశాలకూ రహస్యంగా ప్రకటించలేదు.

ఇప్పటి రొమేనియా రాయబార కార్యాలయంవారు మాత్రం ఆ వార్తను ధృవపరచారు. అంతకుమించి తమకేమీ తెలియదన్నారు.

గత 19 నెలలుగా రష్యా నాయకులు బ్రెజ్నేవ్ ఇలాగే కమ్యూనిస్టుదేశాలకు వెళుతున్నారు.

వైస్ ప్రధాని కోసిగిన్ త్వరలో బుఖారెస్టు రానున్నారు. ఇద్దరు నాయకులూ ఇప్పటికలిసే అవకాశం ఉన్నట్లు భావించటంలేదు.

నేడు రైతేతర దరికన్నా ముఖ్యం

ప్రధాని శ్రీమతి గాంధి ప్రకటన

న్యూఢిల్లీ, మే 18

నేడు భారత దేశంలో రైతు అతి ప్రధానమయిన వ్యక్తి- అన్ని జాతీయాభివృద్ధి కార్యక్రమాలకుమూలమయిన వ్యవసాయ కార్యక్రమాన్ని విజయమంతము చేసేశక్తి రైతు చేతిలోగలదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి పేర్కొన్నారు.

వ్యవసాయదారులు వ్యవసాయ సైంటిస్టులు హాజరయిన అఖిల భారత పంటలు మరియు విత్తనాల అభివృద్ధి గోష్ఠికి ప్రధాని పారంభోత్సవము చేశారు. ఈ గోష్ఠికి కేంద్ర ఆహార వ్యవసాయమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించడములో రైతులు చూపుతున్న ఆసక్తిని వీరు ప్రశంసించారు- దేశాభివృద్ధి కృషిలో వీరు రాజకీయ వేత్తలు, ప్రజాశాస్త్రవేత్తలకన్న ముందుగా పోతున్నారన్నారు.

జూన్ 2వ వారంలో నగరానికి ప్రధాని రాక

హైదరాబాద్, మే 18

జూన్ రెండవ వారములో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి హైదరాబాదుకు రానున్నారు. ప్రధాని అయిన తర్వాత శ్రీమతి గాంధి హైదరాబాదుకు రానుండటము ఇదే ప్రథమము వీరికి ఘనమైన స్వాగతము ఇవ్వడానికి నగర కాంగ్రెసు కమిటీ తగు ఏర్పాట్లను చేస్తున్నది. ఫతేమైదాన్ స్టేడియములో నర్సరవలదే బహిరంగ సభలో శ్రీమతి గాంధి సంగిస్తారు.

....

ఢిల్లీకి నీటియెద్దడి

న్యూఢిల్లీ, మే 18

వజీరాబాదు సమీపంలో యమునా నదిలో నీరు అడుగంటిందని, కారణంగా మంచినీరు సరఫరాచేసే వజీరాబాదు పంపింగ్ స్టేషన్ గడ్డు పరిస్థితినే ఎదుర్కొనవలసొచ్చిందని తెలుస్తున్నది. కారణంగా ఏర్పడిన నీటి యెద్దడిని తీర్చటానికి నిపుణుల బృందాలు రాత్రింబవళ్లూ విసుగులేకుండా వివిధ కార్యక్రమాలు రూపొందించటంలో తీవ్రమైన కృషిచేస్తున్నారు.

(యు. పి. యస్.)

రావు ఎం. ఆర్- మరిశెట్టి, బాబూరావు.

ఈటోర్నమెంటులో పాల్గొంటున్న జూనియర్స్ జట్టుకు ఎస్. సత్యనారాయణ నాయకత్వం వహిస్తున్నాడు. కె. మోహనరావు, వి. ప్రభాకరరావు, ఏ సాంబశివరావు, పి. సత్యనారాయణ కె ఎస్ రామారావు, వై మోహనరావు డి వెంకటేశ్వరరావు, టి. గోపాలరావు, వి. కుమారశేఖర, కె. కృష్ణారెడ్డి- జట్టుకు నిమిగతా సభ్యులు శ్రీయుతులు డి. కుమార్, వి ఎల్. రావు గారలు వరుసగా సీనియర్, జూనియర్ జట్లకు మేనేజర్లుగా వ్యవహరిస్తున్నారు

---

7 నాటు బాంబుల స్వాధీనం

హైదరాబాద్, మే 18

కడపజిల్లా ముచిపల్లి గ్రామములో ఒకరివద్ద ఏడు దేశీబాంబులు పట్టుబడినవి, అతని వెంటగల మరొకనివద్ద కత్తి లభించింది.

నేటి రాత్రి

అత్యుత్తమ హాస్యరస చిత్రం కన్నులపండువైన నృత్యాలు, ప్రణయనన్నివేశాలు, కడుపుబ్బ నవ్వించే హాస్యాలతో నిండిన అసమాన చిత్రం

ది ఫ్లాబ్యులస్ సెకోరిత

తా: యెస్టెర్ విటా, రాబర్టు క్లార్కే, నెస్టర్ పయ్యా, మా క్విన్ కాస్టెల్, రీటా మోరెనో, లియాన్ విలాస్కా.

అశోక్ - హైదరాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

12వ సంయుక్త వారం

కొత్త పళ్ళలో ప్రణయసన్నివేశాల చిత్రీకరించిన చిత్రం

వినస్ పిక్చర్స్: (సు|దాసు)

సూరజ్

(టెక్నికలర్)

తా: వైజయంతిమాల, రాజేంద్రకుమార్, అజిత్, ముంతాజ్, జాగీర్దార్, డేవిడ్, ఆగ, జానీవాకర్.

దర్శకత్వం: టి. ప్రకాశరావు

సంగీతం: శంకర్ - జైకిషన్

జమ్‌ఖుద్ మహల్

(వర్కండిపల్లి), హైదరాబాద్

మినర్వా - సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

మినర్వాలో ఆటలవేళలో అడ్వాన్సుగా టిక్కెట్లు రిజర్వుచేసుకోండి

మరియు అశోక్ నిజామాబాద్ | శ్రీవిజయ హన్మకొండ

రీగల్ - లాతూర్

తదుపరి మార్పు:

రీగల్ - కొరంగాబాద్

లక్ష్మి - గుల్బర్గా

అశోక్ దేశాయ్ అండ్ కంపెనీ, రిలీజ్

13వ సంయుక్త వారం

దీటులేని మేటి ఉజ్జ్వల చిత్రంగా అపూర్వ ఆదరం పొందుతూ సంపాదించుకున్న హాస్య ప్రణయ విలాస భక్తిరసాత్మక మనోహర కళాఖండం

శ్రీదేవి ప్రొడక్షన్స్:

పరమానందయ్య శిష్యులు

(తెలుగు)

దర్శకత్వం: సి. పుల్లయ్య | నిర్మాత: కోట సుబ్బారావు | సంగీతం: ఘంటసాల

తా॥ ఎన్. టి. రామారావు, పద్మశ్రీ వి నాగయ్య, కె. ఆర్. విజయ, ఎల్. విజయలక్ష్మి, ఛాయాదేవి, ముక్కామల, పద్మనాభం, శోభన్‌బాబు, రాజబాబు, అల్లు రామలింగయ్య.

సాగర్ — హైదరాబాద్ | అంజలి — సికిం|దాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 3-15, 6-00, 9-30

రేపు వారం లక్ష్మీటాకీస్ - (వరంగల్)

---పూర్ణా పిక్చర్స్ రిలీజ్

విజయవంతమైన 4 వ సంయుక్త వారం

ఎన్నాళ్ళకెన్నాళ్ళకో ఒక హాస్య చిత్రం

తెలుగులో హాస్య ప్రధాన చిత్రాలు చాలా తక్కువే ఆంధ్రుల అభిమాన హాస్యనటుడు: శ్రీ పద్మనాభం ఆంధ్రుల సందరినీ అలరించేయుచు, సమర్పిస్తున్న హాస్య ప్రధాన సాంఘిక చిత్రం

తా॥ శోభనబాబు, గీతాంజలి, పద్మనాభం, వాడిశ్రీ, రమణారెడ్డి, పేకేటి శివరాం, కాలకృష్ణ, ప్రభాకరరెడ్డి, ముక్కామల, పద్మశ్రీ బాగయ్య.

ప్రభాత్ — హైదరాబాద్ | రాజేశ్వరి — సికిం|దాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

మరియు రాజరాజేశ్వరి - వరంగల్

4వ సంయుక్త వారం

వ్యాయం ధర్మంకొరకు పోరాటం కొనసాగించిన మహోజ్జ్వల చిత్రం

మహాలక్ష్మి మూవీస్ వారి:

భీమాంజనేయ యుద్ధం

(తెలుగు)

తా: శాంతారావు, రాజశ్రీ, రమణారెడ్డి, ఎస్. వరలక్ష్మి, దండమూడి రాజగోపాలరావు, చలం, కె. ఈశ్వరి, ముక్కామల, విజయశ్రీ.

దర్శకత్వం: ఎస్. డి. లాల్ | సంగీతం: టి. వి. రాజు

కమల్ - హైదరాబాద్ | మనోహర్ - సికిం|దాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 3-15, 6-15, 9-30

మరియు శ్రీనివాస్ - వరంగల్

---పద్మశ్రీకళ ఫిల్మ్స్ రిలీజ్

100% Waterproof
TARPAULINS
and CANVAS
GANGJI DAMJI & Co.
TALPATRIWALA
34/36, Veer Vithal Chandan St., Masjid Bunder Road., Bombay-3 Tel: 326952 Grams: 'Polin cover'

రాష్ట్రీయ సాహిత్య పరిషత్తు ఎన్నికల కార్యక్రమం

న్యూఢిల్లీ, మే 13

రాష్ట్రీయ సాహిత్య పరిషత్తుకు వివిధ స్థానిక సంస్థల నియోజకవర్గాలనుండి జరిగే ఎన్నికల కార్యక్రమాన్ని ఎన్నికల కమిషన్ దిగువవిధంగా ప్రకటించింది:

నామినేషన్లు వంపే చివరి తేది మే 21; నామినేషన్ల పరిశీలన జరిగే తేది మే 22; అభ్యర్థులు ఉపసంహరించుకొనే చివరి తేది మే 26; ఎన్నికలు జరగు తేది జూన్ 15.

శిల్పాగమ సదస్సు

కళ్యాణానంద శిల్పాశ్రమములో నిర్వహణ

విజయవాడ, మే 12

కళ్యాణానంద శిల్పాశ్రమములో కళ్యాణానందస్వామి వారి జయంత్యుత్సవ సందర్భమున ఆంధ్ర ప్రదేశ్ శిలా శిల్పుల మహాసంఘ ఆధ్వర్యమున గత రెండు రోజులలో శిల్పాగమ సదస్సు జయప్రదముగా నిర్వహింపబడినది. ఈ సభకు పలువురు పండితులు ఆగమ శాస్త్రజ్ఞులు మహాశిల్పులు విచ్చేశారు. శ్రీ దిని పాంజమూర్తి శాస్త్రులు శ్రీ సామర్తి వాగభూషణశర్మ (శ్రీ దురుగడ్డ వీరభద్ర స్థపతి (శ్రీ వంగవోలు ఆదిశేషశాస్త్రి ఎం. ఏ. బార్టర్డు ఇం ఆనీర (శ్రీ వల్లంపాటి సుబ్బారావు శ్రీ వోలేటి చిరంజీవిశర్మ (శ్రీ దారల మల్లయ్య స్థపతి, శిల్పి (శ్రీ పడి తపు మాగన్నదేశులు శిల్పి (శ్రీ మోదే పల్లి వెంకటేశ్వర్లు మహాశిల్పి సర్వసిద్ధి మూర్తి నారాయణ (శ్రీ మైలాపురి శివ గంగాధరాచార్య స్థపతి మున్నగు వారు సలుపగి మంది సదస్సులో పాల్గొని శిల్ప సదస్సుకు అధ్యక్షత వహించవలసిన దర్శనాచార్య (శ్రీ కొండూరు వీరరాఘవాచార్యులు అనివార్యకారణముగా రావలసిన వారి అదనుకోవ వ్రాసను చదువబడినది వారి స్థానే (శ్రీ దిని కోటేశ్వరరావు అధ్యక్షత వహించిరి. ఆంధ్రమహాశిల్పి, మహా నంది (శ్రీ తెలము మున్నగు శీర్షకములలో శిల్పకళా సంపదను స్పష్టించిన (శ్రీ గురుగడ్డ వీరభద్ర స్థపతి సభను ప్రారంభించిరి. ఆంధ్ర ప్రదేశ్ శిలా శిల్పుల సంఘాధ్యక్షులు సదస్సు విద్యాహకులు అగు (శ్రీ చిరావూరు వాగభూషణాచార్యులు సదస్సులకు సాగతము చెప్పుతూ శిల్పశాస్త్రములను ప్రకటించవలసిన అవసరమును నొక్కి వక్కాణించారు (ఆహ్వాన సంఘాధ్యక్షోపన్యాసము యిందుపొంట వంపడమైనది) భారతీయ మహాశిల్పి గంధర్వులను ఆంధ్రప్రదేశ్ శిల్పకళా పరిషత్ అధ్యక్షులు (శ్రీ సజ్జన సుబ్రహ్మణ్యం శిల్పిచే గచించబడిన ప్రతిమా శిల్పము, చిత్రపటము "అనువాదము చేయబడినది." శిల్పకళా సార్వభౌమ మహాశిల్పి శిల్పశిరోమణి (శ్రీ బొగవరపు వీరశేఖరశాస్త్రి శిల్పాగమము పై రచించిన వ్యాసోపన్యాసము చదువబడినది. మహాశిల్పి సర్వసిద్ధి మూర్తి నారాయణ "భారతీయ శిల్పమును" గురించియు (శ్రీ వంగవోలు ఆదిశేషశాస్త్రి ఆంధ్ర శిల్పమును" గురించియు ఉపన్యసించారు.

తరువాత అంశములపై సదస్సులో సమగ్రచర్చగా జరుపబడినది,

1. శిల్పాగమముల పరిశోధన. 2. శిల్పశాస్త్ర గ్రంథములను తెలుగు భాషాపూర్వ సహితంగా ముద్రించి ప్రకటించుట 3. శిల్పవిద్యా శిక్షణ గరపుట. 4. శిల్పుల ఆర్థికస్థాయిని పెంపొందించుటకు శిల్పులలో నిరుద్యోగ సమస్యను నిర్మూలించుట వీటిపై ఉపసంఘములు ఏర్పడి చర్చలు గావింపబడి నిర్ణయములు తీసికొనబడినవి.

కేంద్ర ఎన్నికల కమిటీకి శ్రీ సంజీవరెడ్డి పోటీ

హైదరాబాదు, మే 18

ఎ. ఐ. సి. సి. కేంద్ర ఎన్నికల కమిటీ సభ్యత్వానికి పోటీచేయుటకు తమ పేరు మాచించబడినట్లు తాము పత్రికా ప్రతినిధులతో తెలిసిందని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

నగరానికి రాగా వే ప్రతినిధులతో మాట్లాడుతూ ఈ విషయాన్ని కేంద్ర మంత్రి తెలిపారు.

తమకూ, ముఖ్యమంత్రికీ మధ్య వచ్చిన అభిప్రాయ భేదాల విషయం విస్తారించి, మనది ప్రజాస్వామిక రాజ్యమని, అందుచేత భిన్నాభిప్రాయాలకు తావున్నదనీ కేంద్ర మంత్రి అన్నారు.

హైదరాబాదు-ఎ

ఆదివారం మే 16

406.4 మీ (740 కిలోసై)

ఉ: 6-00 వందేమాతరం, వార్తలు, సమవివరణ, 6-10 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే), 6-40 అం॰ వా॰, 6-45 సూక్తి ముక్తావళి, 6-50 వాద్య గోష్ఠి, 7-00 తె॰వా॰, 7-15 సంగీత శిక్షణ (విజయవాడనుండి రిలే), 7-30 అమరవాణి 7-45 లలిత సంగీతం, 8-00 అం॰వా॰, 8-15 హిం॰వా॰; 8-30 హైదరాబాద్ ఎ వరె, 9-30 నర్సం హిందీలో కదంబ కార్యక్రమము, 10-00 మరాటీ శ్రోతలకు 10-30 కన్నడ శ్రోతలకు 11-00 ప్రసార సమాప్తి.

మ: 12-30 జాతీయ గీతి యా 1-00 రంగవల్లి 1-30 అం॰వా॰, 1-40 చిత్రసీమ 1-50 తె॰వా॰, 2-00 వాతావరణ మూచన, బృందగీతాలు 2-10 ఉ॰వా॰, 2-20 బాలవినోదం 3-00 ప్రతిధ్వనులు నాటిక రచన: శ్రీ రంగం శ్రీధరాచార్య 4-00 ప్రసార సమాప్తి.

సా: 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 విజయవాడవారె, 6-00 అం॰వా॰ 6-05 పాంతీయ వార్తలు (ఉర్దూ), హైదరాబాద్, కడపటి మాత్రమే 6-15 పాంతీయవార్తలు, 6-25 వస్తు శాంతము, 6-30 వ్యావసాయిక విషయాలు 7-00 తె॰వా॰, 7-15 దీక్ష, 7-25 ముఖ్య ప్రకటనలు, విరామ సంగీతం; 7-30 సమస్యాపూరణం (విజయవాడనుండి రిలే) 7-45 నేను సిగరెట్టు ఎందుకు మానాలి ప్రసంగం 7-55 విరామ సంగీతం 8-00 ఆంగ్లంలో ప్రసంగం, 8-10 విరామ సంగీతం, 8-15 తూనవు పాటు: 8-20 నగరవాణి నగర శ్రోతలకు 8-30 చిత్రసీమ 8-55 వస్తుశాంతం, 9-00 అం॰వా॰, 9-15 ఉ॰వా॰, 9-30 ప్రసంగం (ఉర్దూ). 9 40 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ). 9 45 నాటిక (ఉర్దూ). 10 15 ధ్యానం హుస్సేన్: సారంగి 11-00 అం॰వా॰, 11-05 వాతావరణ మూచన, జనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

(హైదరాబాద్ మాత్రమే)

89.42 మీ (8355 కిలోసై)

ఉ: 6-00 హైదరాబాదు ఎ వరె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ వరె. 8-30 సంగీతామృతం ఎమ్. ఎస్. గోపాలకృష్ణన్: వయొలిన్ 9-30 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

మ: 12-30 ఎస్ రాజమణ్ణుఖం 1-00 హైదరాబాద్ ఎవరె, 2-10 గానమధ. 2-30 హైదరాబాదు ఎవరె 4-00 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా: 5-30 హైదరాబాదు ఎ వరె, 7-00 తె॰వా॰, 7-15 హైదరాబాద్ ఎ వరె, 9-15 ఫోక్: 9-30 కర్ణాటక సంగీత కచేరి (విజయవాడనుండి రిలే), 10-30 హైదరాబాద్ ఎ వరె, 11-05 వాతావరణ మూచన, జనగణమన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ: 6-00 వందేమాతరం, సుప్రభాతం. ప్రసార విశేషాలు. 6-10 భక్తి రంజని, 6-40 అం॰వా॰, 6-45 సూక్తి ముక్తావళి, 6-50 వాద్య సంగీతం, 7-00 తె॰వా॰, 7-15 సంగీత శిక్షణ (సీనియర్లకు) 7-30 అమరవాణి (హైదరాబాద్ నుండి రిలే) 7-45 సుమధుర సంగీత్, 8-00 అం॰వా॰, 8-15 హిం॰వా॰, 8-30 లోకమంగళి 9-15 ప్రసార సమాప్తి.

మ: 12-30 రాజా ఆగజాఖ్ దేవవర్మ: వయొలిన్ 1-00 రంగవల్లి (హైదరాబాదునుండి రిలే), 1-30 అం॰వా॰, 1-40 హిం॰వా॰, 1-50 తె॰వా॰ 2-00 వాతావరణ మూచన, ప్రసార సమాప్తి.

3-00 హైదరాబాదు ఎ వరె. 4-00 ప్రసార సమాప్తి.

సా: 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 పెరటిలో పెన్నిధి రూపకం 6-00 అం॰వా॰, 6-05 వాద్యబృందం. 6-15 పాంతీయ వార్తలు, 6-25 వస్తుశాంతం. 6-30 వ్యావసాయిక విషయాలు, 7-00 తె॰వా॰, 7-15 దీక్ష. (హైదరాబాద్ నుండి రిలే), 7-25 ముఖ్య ప్రకటనలు. విరామ సంగీతం, 7-30 పరవసవినోదిని సమస్యా పూరణం 7-45 చిత్రతరంగిణి 8-15 ధక్ హిందీలో కార్యక్రమము, 8-30 రాజా ఆగజాఖ్ దేవవర్మ: వయొలిన్ 8-55 వస్తుశాంతం, 9-00 అం॰వా॰, 9-15 ఫోక్ 9-30 కాపాలి కృష్ణమూర్తి ఎస్. వి. హెచ్. కృష్ణమాచార్యులు వయొలిన్ యెల్లా రామన్న మృదంగం 10-30 అం॰వా॰ 10-35 జనగణమన, ప్రసార సమాప్తి.

హెచ్.యస్.సికి సంస్కృత అప్షనల్ పుస్తకాలు

ఆర్యా!

మహబూబ్‌నగర్‌లోని గాంధీరోడ్ ఉన్నత పాఠశాలలో హెచ్.యస్.సి. విద్యార్థులకు బాలశాలం నుండి అప్షనల్ సబ్జెక్టు సంస్కృత పుస్తకము సుమమాంజరి ఉండెను. కానిమార్చి 1966 హెచ్ యస్ సి. పరీక్షలో విద్యార్థులు చదివినట్టి పుస్తకము సుమమాంజరి, అయితా ప్రశ్నాపత్రములు మాత్రం అట్టి పుస్తకమునకు యేలాంటి సంబంధము లేకుండా ప్రశ్నలు ఇవ్వబడినవి. ఇట్టి పరిస్థితిలోఇట్టి అప్షనల్ సంస్కృతము తీసుకున్న విద్యార్థులకు తీరని నష్టం కలుగుచున్నది. కాబట్టి ప్రభుత్వము వెంటనే తగుచర్య తీసుకొనుట అతి ముఖ్యమే గాక అత్యవసరమని మనవి చేస్తున్నాను.

ఇట్లు

జానంపేట టి. ప్రసన్ సింగ్

....

కళా సూర్యనారాయణ

ఉస్మాన్‌గంజ్ - హైదరాబాదు

హైదరాబాదు, ఏప్రిల్ 14

కూరగాయలు	885	890
ఉల్లిగడ్డ	15	28-50
ఎల్లిపాయలు	125	150
వనుపుగోల	105	125
వనుపుశాంతి	100	105
ఉలవలు	65	68
తెల్లము	48	50
తయిదలు	69	72
కందులు తెల్	85	90
కందులు ఎర్	75	80
పెసర్లు	95	92
మినుములు	80	98-50
శనగలు	123	126
బఠాణీలు	72	78
మినుప పప్పు	119	13
పెసర పప్పు	130	133
కందిపప్పు తెల్	113	115
చింతపండు	155	165
నువ్వులు	115	225
కుసుములు	120	123
ఆముదాలు	135	196
వేరుశనగపప్పు	115	152
కందిపప్పు చిన	100	103
శిరిశనగపప్పు	10	14
బియ్యం గోదావరులు	135	150
శగ్గతి	130	138
ఎర్రగడ్డ	120	122
పసియాలు	260	278

నేడే చూడండి నేడే చూడండి

రామకృష్ణ, యస్. ఏ. టి. వారి

శ్రీకృష్ణ పాండవీయం

షీష్ మహల్ - అమీర్‌పేట

ఉ: 10-30, 2-30, 6-00, 9-30.

తా॰ N. T. రామారావు, K. R. విజయ, కుమార్ గీతాంజలి, ముక్కామల.

డైరెక్షన్. స్క్రీన్ ప్లే: N. T. రామారావు

నేడు, రేపు రోజూ 4 ఆటలు కలవు:

మరియు

అమర్ టాకీసు-చిక్కలగూడ

నేడు 8 ఆటలు: 2-30, 6-00, 9-30

—ఎస్. ఎస్. ఎ పి. రిలీజ్

నేడే చూడండి! నేడే చూడండి!

అందెలతోరథరాజశ్రీ నటనవిశ్వంభరమాస్టర్ ఆనంద్ మల్లయుద్ధాలు..అద్భుతమైన కత్తిసాములు చూసి తీరాలి!

రీగల్ రైల్వేకాలనీ — అటలు: 8-00, 6-30, 9-30

రహత్ ముషీరాబాద్ — అటలు: 8-00, 6-30, 9-30

—ఉషా ఫిలిమ్స్ రిలీజ్

6వ సంయుక్త వారం

ఆంధ్రదేశమంతటా అత్యుత్తమ కీర్తిని సంపాదించుకొన్న అగ్రశ్రేణికి చెందిన చిత్రం

కె. ప్రొడక్షన్స్:

"దిల్ దియా దర్ద్ లియా"

(శుభ్రమైన కలర్)

తా॰: దిలీప్‌కుమార్, వహీదా రెహమాన్, ప్రాణ్, రెహమాన్, శ్యామ్, పద్మిని, రాణి, ఎస్. పటేల్, నజీర్, దులారి, జానికాకర్.

దర్శకుడు: ఎ. ఆర్. కార్దార్ — సంగీతం: నౌషాద్ — పాటలు: షకీల్

నౌరంగ్ హైదరాబాద్ — ఆషా హైదరాబాద్

రోజు 8 ఆటలు: 2-45 6-00, 9-30

ప్యారడైజ్ —నిజాం॰ దాబాద్

రోజు 8 ఆటలు: 8-00, 6-30, 9-30

మరియు నాజ్ —వర్ధమాన్ రమేష్ —నిజామాబాద్



—విజయ రిలీజ్

నేటి రాత్రి నేటి రాత్రి

శ్రీ శంభు ఫిలిమ్స్ వారి

శ్రీకాకుళ ఆంధ్రమహావిష్ణు కథ

కథ: దగ్గుబాటి లక్ష్మీనారాయణచౌదరి. దర్శకత్వం: A.K. శేఖర్.

సంగీతం: పెండ్యాల

దీపక్ —హైదరాబాద్ నటరాజ్ —నిజాం॰ దాబాద్

నేడు, రేపు 4 ఆటలు: 11-00, 2-15, 6-00, 9-30

ఆటల సమయములలో అడ్వాన్సు బుకింగ్ కలదు.

మరియు మార్కండేయ వరంగల్ మోహన్ నిజామాబాద్ సుందర్ ఖమ్మంమెట్ట

—ఉషా ఫిలిమ్స్ విడుదల

6వ సంయుక్త వారం

భారత ప్రభుత్వంచే ప్రాంతీయ "యోగ్యతా పత్రం" పొందిన చిత్రం.

గైడ్‌పై పత్రికా పొగడ్తలు

హిందీ చలనచిత్ర రంగంలో ప్రముఖ స్థానాన్నలంకరించిన మహా జ్వాలగాథా చిత్రం. ....టైమ్స్ ఆఫ్ ఇండియా

అత్యుత్తమ స్థాయిలో మిమ్ముల ఆకర్షించి అలరింపజేసే అసాధారణ చిత్రం. ....భారత్ జ్యోతి

హృదయాల కదలింపజేసే ఉత్తమ గాథ. ....పడోసీ స్టాండర్డ్

భారతీయ చలనచిత్ర రంగంలో కనీవినీ ఎరుగని ఉత్తమ చిత్రం తీసినందుకు అభినందించుచున్నాము. ....లోకసత్తా

పరవశ ప్రభావమైన చిత్రం గైడ్. ....మహారాష్ట్ర టైమ్స్

ప్రథమ శ్రేణికి చెందిన ప్రముఖ చలనచిత్రం. ....బాంబే సమాచార్

సత్యం శివం, సుందరం అనేటివి, న్యాయం, ధర్మాన్ని ప్రబోధించే చిత్రం. ....లిల్లీ

పటవా నైపుణ్యంతో సాంకేతిక విలువలందించే చిత్రం గైడ్. ....పరభారత్ టైమ్స్

నవకేతన్ ఇంటర్నేషనల్ వారి

* గైడ్ *

(న్యూయార్క్‌లో ప్రాసెస్ కాబడి కలర్ ప్రింట్లు తయారు చేయబడినవి)

PRODUCED BY DEV ANAND — DIRECTED BY VIJAY ANAND — MUSIC BY S. D. BURMAN — PHOTOGRAPHY BY FALI MISTRY

నిర్మాత: దేవానంద్ — దర్శకత్వం: విజయానంద్ — సంగీతం: ఎస్. డి. బర్మన్

తా॰: దేవానంద్, వహీదా రెహమాన్, కిశోర్ సాహు, లీలా చిట్నీస్, జాగీర్ దార్, అన్వర్ హుసేన్, ఉల్లాస్, మృదులరాణి.

ప్యాలెస్ (హైదరాబాద్) — అజంతా (నిజాం॰ దాబాద్)

రోజు 8 ఆటలు: 2-45, 6-0, 9-30.

రెండు థియేటర్లలో ఆటల సమయాలలో అడ్వాన్సు బుకింగ్

కాంప్లిమెంటరీలు లేవు

ప్రకటనలో తప్పక చూడండి.

మరియు లిబర్టీ-వాంకిడి — మోహన్-బారంగాబాద్

శ్రీ బాలాజీ పిక్చర్స్ రిలీజ్

రాజా బంకట్ లాల్ బద్రుక అస్తమయం

పరిముఖ పారిశ్రామికవేత్త, వ్యాపారస్తుడైన రాయ్ సాహెబ్ రామదయాల్ ఘన్‌శ్యాంయొక్క శ్రీ బంకట్ లాల్ బద్రుక హైదరాబాద్, పహాడీ షరీఫ్‌లోని తమ నివాస గృహంలో నేటి ఉదయం 8.45కు మరణించారు. వీరు విద్యావేత్తలు మరియు బద్రుక కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ ఆర్ట్స్‌ను స్థాపించియున్నారు. సంఘ సంస్కర్త. హైదరాబాద్‌లో పోలీసుచర్య సమయంలో ప్రత్యేకించి రాష్ట్రీయ శాంతికొరకు ఎంతో సేవచేసి యున్నారు.

గత పాల్గు పంచవర్షాలనుండి అనారోగ్యవంతులై యుండిరి. వీరి వయస్సు 61 సం. వీరు భార్య ముగ్గురు పోషకులు, ముగ్గురు కుమారులు, నలుగురు కుమార్తెలను మరియు అనేక రంగములలో గల మిత్ర బృందాన్ని విడిచివెళ్ళారు. వీరి మరణానికి అనేకమంది విచారించుచున్నారు.

నేటి రాత్రి

ప్రేక్షకుల కోరికపై

రేపే మ॥ 2-30కు గొప్ప విడుదల

విజయా వా:

సత్య హరిశ్చంద్ర (తెలుగు)

తా॰. ఎన్. టి రామారావు, ఎస్. వరలక్ష్మి, ముక్కామల, రమణారెడ్డి.

నిర్మాత, దర్శకత్వం: కె. వి. రెడ్డి, బి. ఎస్సి. (ఆనర్స్)

అశోక్ - హైదరాబాద్

ప్రతిరోజు 8 ఆటలు: 2-30, 6-00, 9-30

—విజయ రిలీజ్

Edited printed and published by M. Narotham Reddy M. A. for the Gulbonde publications, at Gulbonde printing press Hyderabad (A.P.)